# జల వాయు విహార్

## పారిశుద్ధ కార్మికులు : విధులు & బాధ్యతలు

## (అందరు పారిశుద్ధ కార్మికులకు వర్తిస్తుంది)

1. పారిశుద్ధ కార్మికులు పరిపాలనా పరంగా బోర్డు కార్యదర్శి, మేనేజర్/కన్సెర్వన్సీ ద్వారా బాధ్యత వహిస్తారు.
2. మేనేజర్ ప్రతి రోజు ఉదయం, వారు శుద్ధి చేయాల్సిన స్థలాల గురించి వివరిస్తాడు. ప్రతి రోజు పని వేళలు అయిన తర్వాత పారిశుద్ధ కార్మికులు, మేనేజర్ కు తాము చేసిన పనిని గురించి వివరించవలెను.
3. మేనేజర్/కన్సెర్వన్సీ ఆదేశించినట్లుగా రోడ్లను శుభ్ర పరచడం, గడ్డి తీసి వేయడం లాంటి పనులు పారిశుద్ధ కార్మికులు చేయ వలసి ఉంటుంది.
4. పారిశుద్ధ కార్మికులు, ఆకాశగంగ ప్రాంగణంతో పాటు స్నానపు గదులు, కార్యక్రమానికి ముందు/ తర్వాత ఫంక్షన్ హాల్ ను మేనేజర్ ఆదేశాల మేరకు శుభ్రం చేయ వలెను.
5. మేనేజర్ ద్వారా అంద చేయ బడిన టూల్ కిట్ కు, ఇతర "కీ" లకు వారి బాధ్యులు. వారి నిర్లక్ష్యం కారణంగా అవి పోవడం గానీ, పని చేయక పోవడం గానీ జరిగితే వాటిని తిరిగి ఏర్పరచే మొత్తాన్ని పరిహారంగా వారి నుండి వసూలు చేయడ మవుతుంది
6. పారిశుద్ధ కార్మికులు తప్పని సరిగా నిర్దిష్ట సమయానికి విధులకు యూనిఫామ్ లో హాజరు అవ్వాలి మరియు పని గంటలు పూర్తయిన తర్వాత నే ఆఫీసునుంచి వెళ్లిపోవాలి.
7. పారిశుద్ధ కార్మికులు, మేనేజర్/కన్సెర్వన్సీ అనుమతి లేకుండా పని వేళల్లో ఆఫీస్ స్థలాన్నివదిలి వెళ్లకూడదు
8. పారిశుద్ధ కార్మికులు పనిగంటలు ఉదయం 09.30 నుండి సాయంత్రం 05.30 వరకు, మధ్యాహ్న భోజన సమయం మధ్యాహ్నం 01.15 నుండి మధ్యాహ్నం 02.00 వరకు మాత్రమే.
9. పారిశుద్ధ కార్మికులకు ప్రకటించిన పబ్లిక్ సెలవు దినాలు, వారాంతపు సెలవులు కాకుండా నెలలో ఒకరోజు సెలవు ఉంటుంది. పారిశుద్ధ కార్మికులకు వారాంతపు సెలవు లేదా ప్రకటించిన సెలవు దినాలలో విధులు నిర్వహించి సెలవును ఉపయోగించుకోకపోతే, అదనపు రోజులకి, జీతం ప్రకారం అధిక వేతనం ఇవ్వబడుతుంది.
10. అత్యవసర లేదా అపరిష్కృత సమస్యలు ఏమయినా ఉంటే సెక్రటరీ/ అధ్యక్షుడు కు సమాచారం అంద చేయాలి.
11. BOM కేటాయించిన ఏ విధమైన ఇతర పనులను చేపట్టడానికి సంసిద్ధంగా ఉండాలి

(వావిలాల గౌరీపతి)
వింగ్ కమాండర్ (విశ్రాంత)
అధ్యక్షుడు
జల వాయు విహార్

తేదీ:

నాకు అప్పగించిన పై విధులను నేను అర్థం చేసుకున్నాను మరియు నా సామర్థ్యానికి అనుగుణంగా నేను దానిని పాటిస్తానని హామీ ఇస్తున్నాను.

సంతకం